

# గులాబీ హోరు
# ఆత్మీయ జోరు..

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
- అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి
- వచ్చే ఎన్నికలలో విజయం మనదే
- 60లక్షల సభ్యత్వంతో బలమైన శక్తిగా గులాబీ పార్టీ...
- దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న ప్రధాని మోడీ
- ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు
- సంబురంగా మణుగూరు పట్టణ ఆత్మీయ సమ్మేళనం

2

keratam.in
www.digital.keratam.in

కెరటం

శుక్రవారం, 21 ఏప్రిల్ 2023 పేజీలు 08

## పోడురైతులపై పెట్టిన
# అక్రమ కేసులు ఎత్తేయాలి

- గిరి వికాస్ పథకం కింద పోడు రైతులకు బోర్లు విద్యుత్ సౌకర్యం కల్పించాలి
- రుణమాఫీ పథకం కింద లక్ష రూపాయలు వెంటనే మాఫీ చేయాలి
- ఏజెన్సీ ప్రాంతం పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వం పక్షపాత వైఖరి విడనాడాలి
- ఏన్కూర్ సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో భూక్యా వీరభద్రం డిమాండ్

3

## ప్రజాస్వామిక లౌకిక శక్తులు
# ఏకం కావాలి

### బిజేపిని గద్దె దింపే వరకూ విశ్రమించేదే లేదు

- బిజేపిని సాగనంపేందుకే బిఆర్ఎస్ తో దోస్తీ
- ఈ దేశం ఎవడబ్బ సొత్తూ కాదూ...
- ముగింపు సభలో కూనంనేని సాంబశివరావు






శామ్, ఏప్రిల్20(కెరటం ప్రతినిధి)

దేశ సమగ్రత, సమైఖ్యతకు విఘాతం కలిగించే బిజేపిని గద్దె దింపేందుకు ప్రజా స్వామిక లౌకిక శక్తులు ఏకం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈనెల 14వ తేదిన భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని చర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి నాడు ప్రారంభమైన ప్రజాపోరు యాత్ర భద్రాద్రి కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో ముగిసింది. గురువారం ఉదయం రుద్రంపూర్ నుండి బయలు దేరిన ప్రజాపోరుయాత్ర ర్యాలీ రామవరం, విద్యానగర్, బాబూక్యాంపు, పోస్టాఫీస్ సెంటర్, భజన మందిరం, సూపర్ బజార్, గణేష్ టెంపుల్ మీదుగా సాగింది. అనంతరం సూపర్ బజార్ సెంటర్లో ముగింపు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ దేశంలో అధికారం చెలాయిస్తున్న బిజేపి ప్రభుత్వం ప్రజలను నయవంచన చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశభక్తి పేరుతో అధికారంలోకి వచ్చి స్నేహ ప్రీతిని ప్రదర్శిస్తూ అదాని, అంబానీలకు దేశ సంపదను దోచి పెడుతున్నారని మండిపడ్డారు. మతోన్మాదం పేరుతో దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ఆర్ఎస్ఎస్ అదేశాలను నుసరిస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతూ, రాముని పేరు జపిస్తూ రాక్షస పాలన సాగుస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో బిజేపి ఆగడాలకు అడ్డుకట్ట వేయకుంటే దేశం సర్వనాశం అవుతుందని, అందుకు పొరుగుదేశమైన పాకిస్తానే నిదర్శనం అన్నారు. దేశవ్యాప్తంగా బిజేపికి వ్యతిరే కంగా పనిచేస్తున్న అన్ని శక్తులను కలుపుకుని బిజేపిని గద్దె దించేంత వరకు విశ్రమించేదే లేదన్నారు. ఈ దేశం ఎవడబ్బ సొత్తూ కాదని, భారత రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని, రాజ్యాంగ పరమైన పాలన సాగాలి కానీ సొంత ఎజెండాను ప్రజలపై రుద్ది పరిపాలిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. దేశంలో ధరలు నానాటికీ పైపైకి పోతు న్నాయని, వాటిని అదుపుచేయడంలో మోడి ఘోరంగా విఫలమయ్యారన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవ సరాలు కొనే పరిస్థితి లేదని, దీనికి పాలకుల విధానాలే కారణం అన్నారు. కార్మిక చట్టాలను కాలరాసి లేబర్ కోడ్లు మార్చారని, చెమట చుక్కలు చిందించి, నెత్తురు దారపోసి కమ్యూనిస్టులు సాధించిన కార్మిక చట్టాలను బ్రతికించు కుంటామని అన్నారు. కమ్యూనిస్టులు లేరు, వారి పనిపో యిందని అని తప్పుడు ప్రేలాపనలు పేలుతున్న వారికి ఈ ప్రజాపోరు యాత్ర ఓ చెంప పెట్టువంటిదని, అధికారం, పదువులు ఉన్నా లేకున్నా నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండేది కమ్యూనిస్టులేనని అన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవాలని, గిరిజన, గిరిజనేతరులకు పోడు పట్టాలివ్వాలని, జిల్లాలో సాగునీటి వనురుల మరింత కల్పించాలని, అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని అన్నారు. ఆత్మీయ సమ్మేళనాలతో ఒరిగేదేమీ లేదని, పూటకో రంగు మార్చే వారితో అభివృద్ధి అసాధ్యమని చెప్పారు. ధన బలం చూసుకుని జనాలను కొనేవారు వారి గుండెల్లో ఎప్పటికీ స్థానం సంపాదించలేరని చెప్పారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య మాట్లాడుతూ ఉద్యమాల పురిటిగట్టపై అనేక మంది వచ్చిపోతుంటారని, కానీ నిరంతరం ప్రజలతో ఉండేది కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు. పోరుయాత్ర ముగింపు సభకు విఘాతం కలిగించినప్పటికీ ప్రజలదీవెనలతో సభ విజయవంతంగా జరిగిందని చెప్పారు. వై.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, కల్లూరి వెంకటేశ్వరరావు, మున్నా లక్ష్మి కుమారి, నరాటి ప్రసాద్, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, సరెడ్డి పుల్లారెడ్డి, వై.భాస్కర్రావు, దమ్మాల పాటి శేషయ్య, జి.వీరస్వామి, వంగా వెంకట్, భూక్య దస్రు, కంచర్ల జమలయ్య, జి.నగేష్, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, సోందే కుటుంబారావు, భూక్య శ్రీనివాస్, పోలమూరి శ్రీనివాస్, కె.రత్నకుమారి, కమటం చంద్రకళ, ధనలక్ష్మి, యు.హరీష్, ఫహీమ్, నాగుల్ మీరా, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, మునిగడప వెంకటేశ్వర్లు, పద్మ, పి.సత్యనారాయణచారి తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ హోరు ఆత్మీయ జోరు..

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
- అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి
- వచ్చే ఎన్నికలలో విజయం మనదే
- 60లక్షల సభ్యత్వంతో బలమైన శక్తిగా గులాబీ పార్టీ...
- దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న ప్రధాని మోడీ
- ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు
- సంబురంగా మణుగూరు పట్టణ ఆత్మీయ సమ్మేళం

## పినపాక నియోజకవర్గంలో పండగలా ఆత్మీయ సమ్మేళనాలు





**శామ్, ఏప్రిల్20(కెరటం ప్రతినిధి)**

ఆత్మీయ హోరుతో గులాబీ జోరు కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు నేతృత్వంలో పినపాక నియోజకవర్గంలో పండగలా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం విజయనగరం (తిర్లాపురం) గ్రామంలోని సమ్మక-సారక్క గుడి ప్రాంగణం నందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలోని 1వ వార్డు నుంచి 10వ వార్డ్ వరకు గురువారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు డు రేగా కాంతారావు హాజర య్యారు. తొలిత అక్కడ ఏర్పాటు చేసిన గులాబీ జెండాను ఆవిష్కరిం చారు. పార్టీ శ్రేణులు, పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. దేశ ప్రజలు భారత రాష్ట్ర సమితిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, తెలంగాణలో మూడోసారి అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు, నాయకులు సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు సరఫరా చేస్తున్నారన్నారు. భూగర్భ జలాలు పెంపొందించేందుకు చెరువులు చెక్ డ్యాములు నిర్మాణం చేసి ప్రతి వర్షపు నీటి నిల్వ చేశారన్నారు. ఆడబిడ్డ పెండ్లిలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్నామన్నారు దళిత బంధు పథకంలో అర్హులైన వారిని ఎంపిక చేసి ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు.

ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చ జరగాలని వారన్నారు. రాష్ట్రానికి న్యాయపరంగా ఇవ్వాల్సిన నిధులను కేంద్రం నిలిపివేస్తూ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి కూలీల కొట్టి పెట్టుబడిదారుల కడుపులు నింపుతుందని మండిపడ్డారు. వివిధ రంగాలలో అద్భుత ప్రగతి సాధిస్తూ అభివృద్ధిలో దేశంలోనే వేగంగా దూసుకుపోతున్న తెలంగాణకు కేంద్రం అవార్డులు ఇచ్చి అభినందిస్తున్నారే కానీ నిధులు ఇవ్వడం లేదని అన్నారు. గత ప్రభుత్వాల హయంలో గురించి ఇప్పుడు ఎలా జీవిస్తున్నమని దానిపై వివరించారు. పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతుందని అన్నారు. నియోజకవర్గంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో నిధులకు కొరత లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కోట్లాది రూపాయల నిధులు ప్రభుత్వ నుంచి మంజూరు అవుతున్నాయని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు, యువజన నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఇంద్రవెల్లి అమరుల సభ



## నివాళ్ళు అర్పించిన ఆదివాసీలు



**శామ్, ఏప్రిల్20(కెరటం ప్రతినిధి)**

ఇంద్రవెల్లి నెత్తుటి జ్ఞాపకానికి 42 ఏళ్ళు నిండిన సందర్భంగా ఆ ఘటనలో మృతి చెందిన ఆదివాసీ అమరులకు గురువారం ఘనంగా నివాళులర్పించారు. సోయం గంగులుగూడెంలో ఏర్పాటుచేసిన అమరవీరుల సభలో సోయం కన్నారాజు ఆదివాసీ 9 తెగల సమన్వయ కర్త, పోడియం బాలరాజు ఏ ఈ డబ్ల్యు సి ఏ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు, మాట్లాడారు. జల్ జంగిల్ జమీన్ నినాదం తో ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసి బిడ్డలను 1981 లో అప్పటి ప్రభుత్వం అత్యంత పాశవికంగా కాల్చిచంపిందని ఆ ఘటనలో 100 మంది ఆదివాసీలు చనిపోయారన్నారు. 42 ఏళ్ళు కావస్తున్నా ఆ డిమాండ్ల తో పాటు ఆదివాసీల మనుగడ కోసం అనేక డిమాండ్లు చేరాయన్నారు. ఆదివాసీల మనగడ అడవితో ముడిపడిందని అడవిపై హక్కు ముమ్మాటికీ ఆదివాసీలదే అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆదివాసీ ప్రాంతాలు దోపిడీకి గురవుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న విలువైన సంపద దోపిడీకి గురవుతుందని, పెట్టుబడిదారులకు, బహుళ జాతి కంపెనీలకు షెడ్యూల్ ప్రాంతాలను అప్పజెడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తక్షణమే ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని, ఓపెన్ కాస్ట్ నిలిపివేయాలని, ఏజెన్సీ లో 100 ఉద్యోగాలు ఆదివాసీలతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలు ఇంద్రవెల్లి అమరుల స్ఫూర్తితో జాతికోసం పోరాడాలని , ఇంద్రవెల్లి అమరుల ఆశయ సాధనకు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో మడకం శ్రీను ఏడీఈ ఏఈడబ్ల్యుసిఏ, సనప కోటేశ్వరరావు (తుడుదెబ్బ జిల్లా అధ్యక్షులు)వర్స లక్షయ్య, గానిబోయిన చింపిరయ్య, పాలేబోయిన వెంకటేశ్వర్లు, ఊకే ముక్తేశ్వరవు, సోయం సత్యనారాయణ, కొండ్రు సుధారాణి, సోయం చిన్నారి, సోడియం రాజేశ్వరరావు, పద్దం ప్రభాకర్, కొండ్రు పద్మ, ఊకే పెద్దమ్మాయి పాల్గొన్నారు.

# పోడు రైతులపై పెట్టిన
# అక్రమ కేసులు ఎత్తేయాలి

- గిరి వికాస్ పథకం కింద పోడు రైతులకు బోర్లు విద్యుత్ సౌకర్యం కల్పించాలి
- రుణమాఫీ పథకం కింద లక్ష రూపాయలు వెంటనే మాఫీ చేయాలి
- ఏజెన్సీ ప్రాంతం పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వం పక్షపాత వైఖరి విడనాడాలి
- ఏన్కూర్ సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో భూక్యా వీరభద్రం డిమాండ్




**శామ్, ఏప్రిల్20(కెరటం ప్రతినిధి)**

పోడు రైతులకు హక్కు పత్రాలు పంపిణీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం సకాలంలో అందించలేదని వెంటనే హక్కు పత్రాలు పంపిణీ చేయాలని గతంలో పోడు రైతులపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం మండల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరి వికాస్ పథకం కింద పోడు రైతులందరికీ బోర్లు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. రైతులకు రుణమాఫీ పథకం కింద లక్ష రూపాయలు అమలు చేస్తానని ఇప్పుడు ఇప్పటి వరకు అమ్ములు కాలేదని రుణమాఫీ పథకం కింద వెంటనే లక్ష రూపాయలు మాఫీని ప్రకటించాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని గుర్తు చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి పట్ల ఎలాంటి కృషి చేయలేదని విమర్శించారు. అటవీ హక్కుల చట్టాన్ని విరుద్ధంగా గిరిజన హక్కులను కాలరాస్తూ అటవీ రక్షణ నియమాల పేరుతో పార్లమెంట్లో కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తుందని వెంటనే కేంద్ర ప్రభుత్వం తన ఆలోచనలను విరమించు కోవాలని లేని పక్షంలో తీవ్రమైన ఆందోళనకు ఎదురుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏన్కూర్ మండల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వ రరావు మండల నాయకులు ఏర్పుల రాములు స్వర్ణ కృష్ణా రావు కృష్ణయ్య నాగయ్య తదితరులు పాల్గొన్నారు.







## రాష్ట్రంలో అధికారంలోకి
## రాబోయేది కాంగ్రెస్ పార్టీనే

- డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే పొదెం వీరయ్య
- జిల్లా సమక్షా సమావేశంలో పాల్గొన్న నాగా సీతారాములు

**శామ్, ఏప్రిల్20(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు, జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగరేసేలా చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని జిల్లా సమక్షా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య పిలుపునిచ్చారని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు తెలిపారు. భద్రాచల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలో దిశా నిర్దేశం చేశారని తెలిపారు. నియోజకవర్గాల్లో ఉన్న గ్రూపు రాజకీయాల వల్ల ఇబ్బంది ఉండకుండా చూసుకోవాలన్నారు. అధిష్టానం నిర్ణయించిన వారి గెలుపు కోసం మనందరం కృషి చేయాల్సి ఉంటుందన్న విషయాన్నీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గుర్తుపెట్టుకోవాలన్నారని నాగా సీతారాములుగు తెలిపారు. నియోజకవర్గంలో ఆశావాహులు ఎంతమంది టికెట్ ఒక్కరికే వస్తుందని, వారి గెలుపుకు కృషి చేసిన వారికి భవిష్యత్ లో మంచి పదవులు వస్తాయన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో పిసీసీ సెక్రటరీ ఆవుల రాజిరెడ్డి, పిసిసి సభ్యులు అశ్వరావుపేట, పినపాక నియోజకవర్గం సమన్వయకర్త శ్రీకాంత్ రెడ్డి, జిల్లా నలుమూలాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.






## ఇఫ్తార్ విందులో పాల్గొన్న
## టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ

**శామ్, ఏప్రిల్20(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలం జగన్నాథపురం మజీద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో పాల్గొని ముస్లిం సోదరులతో మమేకమై ఇఫ్తార్ ప్రాముఖ్యత వివరించిన ఏడవల్లి కృష్ణ. అనంతరం ముస్లిం మత పెద్దలు ఏడవల్లి గరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరయ్య చౌదరి, ఐఎన్టియూసి నాయకులు జెలిల్, పైడిపల్లి మనోహర్, కొండ వెంకన్న గౌడ్,బత్తుల వెంకటేశ్వరరావు, ముస్లిం మత పెద్దలు, యం.డి.ఖాన్ సాబ్,బడేమియ, లాల్ సాహెబ్, పెంటుమియా తదితరులు పాల్గొన్నారు.

# అందరి సమానత్వమే కాంగ్రెస్ ప్రధాన ఎజెండా

- ముస్లింలకు ఎంతో పవిత్రమైనది రంజాన్
- మన దేశం సర్వ మతాల సమ్మేళనం
- కాంగ్రెస్ పార్టీ హయాంలో ముస్లిం మైనార్టీలకు పెద్దపీట
- హిందు, ముస్లిం సోదరుల ఐక్యతను చాటిచెప్పింది కాంగ్రెస్
- అన్ని పండుగలను గుర్తించింది కాంగ్రెస్
- ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు
- టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు
- కొత్తగూడెం నియోజకవర్గంలో 25 మసీదుల్లో ఇఫ్తార్ విందు
- 2500 మంది ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన పోట్ల

**శామ్, ఏప్రిల్20(కెరటం ప్రతినిధి)**

ముస్లింలకు ఎంతో పవిత్రమైనది రంజాన్ మాసం అని, భక్తి మార్గంలో ఉపవాసం చేయడంలో ఎన్నో ఆరోగ్యపరమైన ఉపయోగాలు ఉన్నాయని, మన దేశం సర్వ మతాల సమ్మేళనం అని, కాంగ్రెస్ పార్టీ హయాంలో ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేసిందని, హిందు, ముస్లిం సోదరుల ఐక్యతను చాటిచెప్పింది కాంగ్రెస్ పార్టీ అని, అందరి సమానత్వమే కాంగ్రెస్ ప్రధాన ఎజెండా అని టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని చుంచుపల్లి, లక్ష్మిదేవిపల్లి, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని దాదాపు 25 మసీదుల్లో 2500మంది ముస్లిం సోదరులకు గురువారం టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా జగమంతా చల్లగా ఉండాలని, ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించే విధంగా ఆ అల్లా చల్లగా చూడాలని ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. త్రీ టౌన్ జామే మసీద్‌లో, రైల్వే మసీదులో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పాల్గొని ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ అన్ని పండుగలను గుర్తించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రజలందరు కలిసిమెలిసి ఉండాలని, అందుకు రంజాన్ మాసం ప్రజలందరి ఐక్యతను చాటి చెబుతుందని అన్నారు. ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో మీ





అందరితో కలిసి ఉండటం తన అదృష్టంగా భావిస్తున్నానని, మీలో ఒకటిగా మీ కుటుంబ సభ్యుడిగా ఎప్పుడు మీకు తోడుగా అండగా ఉంటానని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని మసీదులు, మదార్సాల్లో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు భారీ సంఖ్యలో హాజరై తమ ఆతిథ్యాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రముఖ మౌల్వీలు, ముస్లిం సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. అన్ని సేవా కార్యక్రమాలకూ తనకు అండగా నిలిచిన ఆప్తులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భారత దేశం సర్వ మతాల సమ్మేళనం అని, ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసంలో ప్రతి ఒక్క ముస్లీం ఎంతో కటినమైన ఉపవాస దీక్షను భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, సాయంత్రం ఉపవాసం విడిచిన తరువాత వారు ఆహారాన్ని తీసుకుంటారని ,తనవంతుగా వారికి ఈరోజు ఆహారాన్ని అందించడం ఆనందంగా ఉంది అన్నారు. భక్తి మార్గంలో ఉపవాసం చేయడంతో పాటు ఆరోగ్యపరమైన ఉపయోగాలు ఉన్నాయని, ముస్లిం సోదరులు ఈ మాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తుంటారని తెలిపారు. అన్ని మతపరమైన నిబంధనలను అనుసరించి జరుపుకుంటారన్నారు. ముస్లిం సోదరులు ఈ మాసం అంత పేదవారికి దాన ధర్మాలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జె బి శౌరి, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లంకి వెంకటేశ్వరరావు, కొత్తగూడెం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వీరాపురం రామ్ లక్ష్మణ్, ఖమ్మం టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ జావీద్, జిల్లా ఓబీసీ సెల్ నాయకులు అల్లాడి నరసింహారావు, జిల్లా ఎన్ఎస్‌యూఐ నాయకులు అజ్మీర సురేష్ నాయక్, మసీదు ప్రెసిడెంట్ ఎస్.కె ఖాజాబాబా, జనరల్ సెక్రటరీ అమీద్ ఖాద్రీ, యాకుబ్ ఖాద్రీ, యాసిన్ ఖాద్రి, ఎండి. ఇస్మాయిల్, జామా మస్జిద్ మహమ్మద్ ఉస్సేన్ ఖాన్, సాధిక్ పాషా, మహమ్మద్ ఖాజాఖాన్, సల్మాన్, అష్రఫ్, అక్తర్ పాషా, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఘన సన్మానం

**శామ్, ఏప్రిల్20(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ ను నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ – పాల్వంచ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ,జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్న పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్..మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు.

ఈ సందర్భంగా బదిలీ పై వెళ్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ ను భద్రాద్రికొత్తగూడెం జిల్లా కోర్టులో కలిసి నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ సంయుక్త ఆద్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక



అధ్యక్షులు ఎస్.జె.కె.అహ్మద్ మాట్లాడుతూ.. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ పని చేసిన ఏడాది కాలంలో కోర్టు ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు అన్ని అన్నారు. అనేక సంచలనాత్మకమైన కేసుల్లో తీర్పులిచ్చి జీవిత ఖైదు విధించారు.

జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్‌గా అనేక లోక్ ఆదాలత్ మీటింగులని నిర్వహించి, లోక్ ఆదాలత్ లల్లో వేల కేసులు పరిష్కరించిన ఘనత జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ సొంతం చేసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.జె.కె.అహ్మద్, జిల్లా ఆర్టిసి స్టాండింగ్ కౌన్సిల్ మెండు రాజమల్లు, సంఘం సభ్యులు సయ్యద్ అక్బర్, ఎండి అబ్దుల్ రజాక్, జిల్లేపల్లి స్టాలిన్, ప్రభాకర్ రావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.